ప్రజాశక్తి
మంగళవారం 21 జనవరి 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు





పెరగనున్న ట్రాఫిక్ కష్టాలు


శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. ప్రస్తుతం డొంకరోడ్డు మూడు వంతెనల వద్ద మరమ్మతులు చేపట్టడంతో ఈ మార్గం మూసివేశారు. ఈ వంతెన విస్తరణ పనులకు సంబంధించి తీవ్ర జాప్యమవుతోంది. వచ్చే నెల 10 తేదీ నాటికి ఈ పనులు పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. త్వరలో శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని ఉన్నతాధికారులు నిర్ణయించడంతో గుంటూరులో రాకపోకలకు దాదాపు ఏడాదిన్నర పాటు ట్రాఫిక్ కష్టాలు పెరగనున్నాయి.

ఇప్పటికే రెండు నెలలుగా అరండల్‌పేట ఓవర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఉదయం, సాయంత్రం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు వెళ్లే వారు సకాలంలో గమ్యస్థానం చేరుకోలేకపోతున్నారు. ఆరేళ్ల క్రితం చేపట్టిన నందివెలుగు మార్గంలో చేపట్టిన ఆర్వోబి

శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కసరత్తు

పనులు పూర్తికాకపోవడంతో ప్రాంతంలో వెళ్లే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ బ్రిడ్జి పూర్తి చేయడానికి తాజాగా మరో రూ.30 కోట్ల అంచనాలతో కొత్త డిపిఆర్ రూపొందించమని అధికారులను ఆదేశించినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రెండ్రోజులక్రితం గుంటూరులో ప్రకటించారు. దీంతో ఈబ్రిడ్జి ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితి కన్పించడం లేదు.

మరోవైపు శంకర్ విలాస్ వద్ద ప్రస్తుతం ఉన్న ఆర్‌వోబిని తొలగించి కొత్త ఆర్‌వోబి నిర్మాణానికి ఏప్రిల్‌లో శంకుస్థాపన చేయనున్నారు. 120 అడుగుల వెడల్పుతో పాటు దాదాపు 500 మీటర్ల పొడవుతో బ్రిడ్జి నిర్మాణం జరగనుంది. హిందూ కళాశాల నుంచి లాడ్జి సెంటర్ వరకు బ్రిడ్జి నిర్మాణం జరిగే అవకాశం ఉంది. దీంతో అధికారులు బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న వారికి ఇప్పటికే దుకాణాలు, వ్యాపార సంస్థలను ఖాళీ చేసేందుకు నోటీసులు జారీ చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తవడానికి దాదాపు ఏడాదికి పైగా పడుతుందని

▶ 2లో


కమిషనర్‌పై కలెక్టర్‌నాగలక్ష్మీకి ఫిర్యాదు చేస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్, వైసిపి కార్పొరేటర్లు

కమిషనర్ పర్యవేక్షణలో ఎన్నికలొద్దు

- జిల్లా కలెక్టర్‌కు గుంటూరు మేయర్, డిప్యూటీ మేయర్ వినతి
- కమిషనర్ అవినీతికి పాల్పడ్డారని ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ (స్థాయి సంఘం) ఎన్నికలను ఆరోపణలు ఎదుర్కొంటున్న కమిషనర్ పులి శ్రీనివాసులు పర్యవేక్షణలో కాకుండా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించాలని మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు కోరారు. ఈ మేరకు వైసిపి కార్పొరేటర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ఎస.నాగలక్ష్మికి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. విజయవాడ బుడమేరు వరద బాధితుల సహాయార్థం నిధుల వినియోగంలో అవినీతి జరిగిందని కమిషనర్‌పై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జనవరి 4వ తేదీన జరిగిన గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు... బుడమేరు వరద బాధితుల సహాయార్థం నగర పాలక సంస్థ విడుదల చేసిన రూ.9.23 కోట్ల దుర్వినియోగంపై కమిషనర్‌ను ప్రశ్నించగా ఆయన వ్యవహరించిన తీరు సహేతుకంగా లేదని అన్నారు. ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికలు కమిషనర్ పర్యవేక్షణలో అయితే ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతాయనే నమ్మకం లేదని, అందుకే కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించాలని కోరామని చెప్పారు.



సదస్సులో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

పిడిఎఫ్ అభ్యర్థులకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు సిఐటియు, అనుబంధ సంఘాలు, ఉద్యోగ సంఘాలు సంపూర్ణ మద్దతుతో పాటు వారి గెలుపునకు కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. సిఐటియు అఖిలభారత పూర్వ అధ్యక్షులు ఇ.బాలానందన్ శత జయంతి సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని కొరటాల మీటింగ్ హాల్లో సోమావారం జరిగిన సదస్సుకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు అనేక పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ఈ క్రమంలోనే సమస్యల పరిష్కారం కోసం అన్ని రకాల అవకాశాలను ఉపయోగించుకుని ప్రభుత్వంతో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సంప్రదిస్తున్నారని చెప్పారు. శాసన మండలిలో ఉద్యోగ, కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్ష పాత్రను పిడిఎఫ్ పోషిస్తుందని చెప్పారు. పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు ఉద్యోగ, కార్మికుల గెలుపన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ శాసనమండలి మేధావుల వేదికని, కావున ప్రజా సమస్యలపై నిబద్ధతతో పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థులను మండలికి పంపించాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు 14 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలైన చుక్కా రామయ్య, ప్రొఫెసర్

▶ 2లో

'రాష్ట్ర సమగ్రాభివృద్ధి - ప్రత్యామ్నాయ విధానాలు'పై రేపు సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ సందర్భంగా ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు "రాష్ట్ర సమగ్రాభివృద్ధి - ప్రత్యామ్నాయ విధానాలు" అన్న అంశంపై సదస్సు జరుగుతుంది. విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోని బాలోత్సవ భవన్ రెండో అంతస్తులో జరిగే ఈ సదస్సులో ఉపన్యాసకులుగా మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణ రావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ వి.అంజిరెడ్డి పాల్గొంటారు.

అత్యవసర వైద్యసేవల విభాగం కోసం సిపిఎం వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణ సమీపంలోని లింగంగుంట్లలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు జిల్లా 200 పడకల వైద్యశాలకు అనుబంధంగా అత్యవసర వైద్య సేవలు విభాగం ఏర్పాటు చేయాలని సిపిఎం నరసరావుపేట మండల కన్వీనర్ డి.శివకుమారి అన్నారు. ఈ అంశంపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు విన్నవించారు. జిల్లాలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా జిల్లా కేంద్రంలోని హాస్పిటల్‌కు తెస్తుంటారని, అయితే ఇక్కడ అత్యవసర వైద్యసేవల విభాగం లేకపోవడంతో ప్రాథమిక చికిత్సతో సరిపెట్టి గుంటూరుకు తరలించాల్సి వస్తోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పలువురు మృత్యువాత పడుతున్నారని చెప్పారు. అత్యవసర వైద్యసేవల ఆవశ్యకతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణానికి రూ.37 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపిందని, దీనికి అనువైన స్థలం సేకరించాలని కోరారు. ప్రస్తుతం తాత్కాలికంగానైనా ఆస్పత్రిలో కొంత భాగాన్ని కేటాయించి వైద్యసేవలు ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, కె.సురేష్, ఆర్.ఆంజనేయులు, బి.బాలకోటయ్య పాల్గొన్నారు.

జిల్లాకు జెస్సీరాజ్ గర్వకారణం : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ స్కేటింగ్ పోటీల్లో సత్తా చాటి ఇటీవలే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం అందుకున్న మాత్రపు జెస్సీరాజ్ గుంటూరు జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. రాష్ట్రీయ బాల పురస్కార్ గ్రహీత జెస్సీరాజ్‌ను కలెక్టర్ సోమవారం ఆమె ఛాంబర్‌లో అభినందించారు. చిన్నవసులోనే ప్రపంచ స్థాయి పతకం సాధించి భారతజాతి కీర్తిని జెస్సీ ప్రపంచానికి చాటిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ పతకాలు సాధించి గుంటూరు ఖ్యాతిని చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో నరసింహారెడ్డి పాల్గొన్నారు.



పశువుల పాకల నిర్మాణానికి ఉపాధి హామీ నిధులు

- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- చిర్రావూరులో పశువైద్య శిబిరానికి ప్రారంభోత్సవం - 2 లో

బ్రాడీపేటలో భారీ పేలుడు

2 లో

ప్రముఖ బిల్డర్ సతీష్‌కుమార్‌కు పితృవియోగం

ప్రజాశక్తి-గుంటూరు



గుంటూరు నగరంలోని ప్రముఖ బిల్డర్, బొమ్మరిల్లు కన్స్ట్రక్షన్స్ అధినేత పరుచూరు సతీష్‌కుమార్ తండ్రి నారాయణమూర్తి (83) ఆదివారం మృతి చెందారు. ఆయన భౌతిక ఖాయాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు, బిల్డర్లు సోమవారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.



అర్జీదార్లకు ఆర్యవైశ్య సంఘం భోజనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వివిధ సమస్యలపై పల్నాడు కలెక్టరేట్‌లో అర్జీలిచ్చేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సోమవారం నరసరావుపేట కలెక్టరేట్‌కు వచ్చిన వారికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయం వద్ద అన్నదానాన్ని కలెక్టర్ పి.అరుణ్బఆబు, అదనపు ఎస్.పి జెవి సంతోష్ ప్రారంభించారు. సంఘం జిల్లా అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని, ఇకపై ప్రతిసోమవారమూ కొనసాగిస్తామని చెప్పారు. అన్నదానానికి సహకరించిన దాతలు తిరువీధుల సుధాకర్, అమృత వైన్స్ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాడువాయి రామకృష్ణ, తుమ్మలపెంట మస్తాన్, వనమా ప్రభాకర్, శివాంజనేయులు, సురేంద్ర, శ్రీనివాసరావు, వెంకటేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లాడ్జీలు, బార్ అండ్ రెస్టారెంట్లలో తనిఖీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణంలో డీఎస్పీ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 11 గంటల నుండి అర్ధరాత్రి దాటక రెండు గంటల వరకు తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని లాడ్జీలు, బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్స్‌లలో తనిఖీలు కొనసాగాయి. డీఎస్పీ మాట్లాడుతూ కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తుంటే పోలీసులకు చెప్పాలన్నారు.

ఆర్‌ఆర్ సెంటర్‌కు శ్మశాన స్థలం కోసం వినతి

ప్రజాశక్తి బెల్లంకొండ : మండలంలోని న్యూచిట్యాల మాచాయపాలెం ఆర్‌ఆర్ సెంటర్‌కు శ్మశాన స్థలం కేటాయించాలని లంబాడి ఐక్యవేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు భూక్యా రామాంజనేయులు నాయక్ కోరారు. ఈ మేరకు విజయవాడలో సోమవారం జరిగిన గిరిజన - ఆదివాసీ సమ్మేళనంలోజాతీయ ఎస్‌టి కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డివిజి శంకరావుకు వినతిపత్రం ఇచ్చారు. పులిచింతల ప్రాజెక్ట్ ముంపు గ్రామలైన చిట్యాల, చిట్యాల తండా, కేతవరం, కేతావరం తండా, బోధనం, కోళ్లూరు గ్రామాల ఎస్టీలను మాచాయపాలెం ఆర్‌ఆర్ సెంటర్‌కు తరలించి 14 ఏళ్లవుతున్నా పూర్తిస్థాయి వసతులు కల్పించలేదని చెప్పారు. శ్మశాన సమస్యతోపాటు తాగునీరు, అంగన్వాడీ భవనాలు, డ్రెయినేజి, ప్రాథమిక పాఠశాలల సమస్యలను వెంటాడుతున్నారని, పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వివరించారు. దీనికి జాటోత్ హుస్సేన్ నాయక్ స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

సిమ్స్ ఫిజియోథెరపీ కాలేజీతో ఎఎన్‌యు ఒప్పందం

ప్రజాశక్తి - ఎఎన్‌యు : గుంటూరులోని సిమ్స్ ఫిజియోథెరపీ కళాశాలతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వీసీ గంగాధరరావు సమక్షంలో రిజిస్ట్రార్ సింహాచలం, సిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ క్రిస్టికిరణ్‌లు ఎంఒయు పత్రాలను సోమవారం మార్చుకున్నారు.

పశువుల పాకల నిర్మాణానికి ఉపాధి హామీ నిధులు

- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- చిర్రావూరులో పశువైద్య శిబిరానికి ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

పశుపోషకులను ప్రోత్సహించేందుకు ఉపాధి హామీ నిధుల ద్వారా పశువుల పాకల నిర్మాణం, శైలేష్ గడ్డి సాగుకు నిధులను అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, గిడ్డంగులు, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 20వ తేది నుంచి 31వ తేది వరకు నిర్వహించే పశు వైద్య శిబిరాలను సోమవారం తాడేపల్లి మండలం చిర్రావూరులో ఆయన సోమవారం ప్రారంభించారు. గొర్రెలు, గేదెలకు నట్టల నివారణ వాక్సినేషన్ వేయడంతోపాటు న్యూట్రిషన్ మల్టీ మిక్చర్ పశువుల దాణా ప్యాకెట్లను పాడిరైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ అందరితో శభాష్ అనేలా పరిపాలన చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలల్లోనే మరణించిన పశువులకు రూ.108 కోట్ల నష్ట పరిహారం ఇచ్చామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పీఎంజీఈపీ పథకంలో ఎంఎస్‌ఎంఈలకు పశువుల కొనుగోలుకు డీఆర్డీఏ ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివద్ధి, మత్స్య శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, రాష్ట్ర పశు గణాభివృద్ధి సీఈఓ ఎం శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ డైరక్టర్ డాక్టర్ బి.దామోదర్ నాయుడు, తహశీల్దార్ సీతారామయ్య, టిడిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబద్ధయ్య, ఏపీఎంఐఎస్‌డి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, చిర్రావూరు గ్రామ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మేకలకు నట్టల నివారణ మందు వేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, తదితరులు

బ్రాడీపేటలో భారీ పేలుడు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని బ్రాడీపేట ఆరోలైను 18వ అడ్డరోడ్డు వద్ద సోమవారం తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించింది. ఒక ఇంట్లో నుంచి వచ్చిన పేలుడు ధాటికి పరిసర ప్రాంతాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ ప్రాంతంలో నివసించే గన్‌సైదా ఉదయం 5 గంటలకు లేచి తాగునీటి కోసం మోటారు వేసి మళ్లీ నిద్రకు ఉపక్రమించాడు. అంతకు ముందు అతని భార్య కూడా లేచి టి కాచుకుని తాగారు. తిరిగి నిద్రకు ఉపక్రమిస్తుండగా ఒక్కసారిగా భారీ శబ్దం వచ్చింది. ఇంటి రేకులు కూడా ఊడిపడి దంపలతోపాటు వారి ఎనిమిదేళ్ల కుమార్తె కూడా గాయపడింది. పేలుడుకు గల కారణాలపై క్లూస్ టీం వివరాలు సేకరించింది. పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆరా తీస్తున్నారు. విద్యుద్ఘాతంతో పేలుడు సంభవించిందని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పట్టాభిపురం పోలీసులు రంగం ప్రవేశం చేసి పరిసర ఇళ్లల్లో తనిఖీలు చేయగా పేలుడు పదార్థాలేమీ లభ్యం కాలేదు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన ఆహారం : డిపిఎం



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆహారం రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగ అధికారి కె.అమలకుమారి అన్నారు. నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద సోమవారం ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల విక్రయ స్టాల్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. డిఆర్‌ఓ మురళి కూరగాయలు కొనుగోలు చేశారు.

ప్రకృతి వ్యవసాయ విధానంలో తామర పురుగు నివారణ

మిరప పంటలో తామర పురుగు నివారణకు ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంభించాలని అమలకుమారి సూచించారు. రొంపిచర్ల మండలం తుంగపాడులో ప్రకృతి వ్యవసాయ రైతు కోగంటి రఘునాథ్‌బాబు సాగు చేస్తున్న పొలాన్ని జిల్లా యాంకర్ రామచంద్రన్‌తో కలిసి అమలకుమారి సందర్శించారు. రామచంద్రన్ మాట్లాడుతూ మిర్చిలో నల్ల తామర పురుగు ఉధృతి చాలా ఎక్కువగా ఉందని, రైతులకు పట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. రసాయన మందులు పిచికారి చేసినా ఫలితం రాలేదన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానం పద్ధతులు అవలంభించిన రైతుల పొలాల్లో పురుగు ఉధృతి తక్కువగా ఉందన్నారు. ముందుగా భూమిలో 30 రకాల విత్తనాలు వేసి 45 రోజుల తర్వాత కలియదున్నడం, వేపగింజల కషాయం, మూడ్రోజులకోసారి ఉల్లిగడ్డల ద్రావణం, మరో 3 రోజుల తర్వాత చేప బెల్లం ద్రావణం, మరో 3 రోజుల తరువాత పేడ మూత్రం ఇంగువ ద్రావణం, మరో 3 రోజుల తర్వాత కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం, మరో 3 రోజుల తర్వాత బవేరియా బాసియానా, వట్టి శెల్లంలాఖనియా, మెటారైజం, మరో 3 రోజుల తరువాత దశపరిని కషాయం పిచికారి చేయడం ద్వారా తామర పురుగును నివారించవచ్చని వివరించారు. అంతర పంటలుగా ముల్లంగి, ఉల్లి, కొత్తిమీర, బంతి మొక్కలు వేయడం ద్వారా వాటి నుండి వచ్చే ఘాటైన వాసనకు తామర పురుగును నివారించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అదనపు డిపిఎం ప్రేమ్‌రాజు, నందకుమార్, సైదయ్య, సౌజన్య పాల్గొన్నారు.

వర్సిటీని సందర్శించిన శాప్ చైర్మన్ రవి నాయుడు



ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆంధ్రప్రదేశ్ క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ ఎ.రవి నాయుడు సోమవారం వర్సిటీని సందర్శించారు. నేషనల్ అథ్లెటిక్స్ కోసం ట్రైనింగ్ తీసుకుంటున్న క్రీడాకారులతో మాట్లాడారు. ఆయన్ను వీసీ గంగాధరరావు కలిసి క్రీడా ట్రాక్స్‌కు మరమ్మతులు చేయాల్సి ఉందని చెప్పగా నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని, క్రీడా ప్రాంగణాల వివరాలను లిఖితపూర్వకంగా ఇవ్వాలని రవి నాయుడు చెప్పారు.

పెరగనున్న ట్రాఫిక్ కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

అంచనా వేస్తున్నారు. ఈ కాలంలో నగరంలో ట్రాఫిక్ సమస్యలపై అధికారులు సూచించిన ప్రత్యామ్నాయాలలో రైల్వేశాఖ కొన్నింటిని తిరస్కరించింది. బ్రాడీపేట 14వ అడ్డరోడ్డు వద్ద గతంలో ఉన్న రైల్వే గేటును పునరుద్ధరించాలన్న అధికారుల విజ్ఞప్తిని రైల్వే శాఖ తోసిపుచ్చింది. గుంటూరు-బీబీనగర్-గుంతకల్లు మార్గాల్లో ఎక్కువ రైళ్లు నడుపుతున్నందున మూసి వేసిన రైలు గేటును పునరుద్ధరించడం సాధ్యం కాదని రైల్వే శాఖ తేల్చిచెప్పింది. దీంతో ఇబ్బందులు మరింత పెరగనున్నాయి.

ప్రధానంగా భారీ వర్షం కురిస్తే కంకరగుంట ఆర్‌యూబిలోకి నీళ్లు చేరి రాకపోకలు నిలిచిపోతాయి. డొంక రోడ్డు మూడు వంతెనల వద్దకూడా వర్షం నీరు చేరితే రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. శంకర్‌విలాస్ బ్రిడ్జి నిర్మాణంలో ఉన్న సమయంలో ఈ రెండు ప్రత్యామ్నాయ మార్గాలను జిల్లా అధికారులు ఎంచుకున్నారు. కానీ ఈ రెండు మార్గాల్లో వర్షం వస్తే ఇబ్బందులు ఉంటాయి. దీంతో రానున్న కాలంలో ట్రాఫిక్ సమస్యను ఎలా అధిగమిస్తారన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. కంకరగుంట ఆర్‌వోబిపై కూడా భారీ వాహనాలు వస్తే మరో వాహనం రావడం కష్టమవుతుంది. ప్రత్యామ్నాయ మార్గాలు మెరుగుపర్చకుండా శంకర్ విలాస్ బ్రిడ్జిని కూల్చివేస్తే ట్రాఫిక్ కష్టాలు తప్పేలా లేవని నగర వాసులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే నగరంలో ట్రాఫిక్ అస్తవస్తంగా ఉంది. పోలీసుశాఖకు తగినంత మంది సిబ్బంది లేరు. సిబ్బంది లేక జంక్షన్స్‌ను మూసి చేతులు దులుపుకొంటున్నారనే విమర్శలున్నాయి.

పిడిఎఫ్ అభ్యర్థులకు సిఐటియు మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

కె.నాగేశ్వర్, డి.రామిరెడ్డి, వి.బాలసుబ్రమణ్యం, ఎంవిఎస్ శర్మ, కెఎస్ లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, సాబ్జి, నాగేశ్వరరావు శాసన మండలి వేదికగా తమదైన శైలిలో కార్మిక, ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. సదస్సులో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు కె.బేబిరాణి, రాష్ట్ర నాయకులు పి.అజయ్ కుమార్, కె.సుబ్బరావమ్మ, కె.ఉమామహేశ్వరరావు, ఆర్‌వి నరసింహారావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, వై.నేతాజీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి బెల్లంకొండ

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణ్‌రావును గెలిపించాలని కోరుతూ మండల కేంద్రమైన బెల్లంకొండలో సోమవారం ప్రజాసంఘాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం పిల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, సిఐటియు నాయకులు బి.నరసింహారెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ పుల్లారావు తదితరులు మాట్లాడారు. రైతులు, కౌలురైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, స్కీమ్ వర్కర్ల సమస్యలపై శాసన మండలితోపాటు పలు వేదికలపై ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. ఆయా సంఘాలు చేసే ఉద్యమాల్లో ప్రత్యక్షంగానూ పాల్గొన్నారని గుర్తు చేశారు. లక్ష్మణరావు గెలుపుకోసం అందరం కృషి చేయాలన్నారు.



10వ తేదీ నాటికి ట్రాక్ విస్తరణ పనులు పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని డొంకరోడ్డు 3 వంతెనల వద్ద రైల్వే శాఖ చేపట్టిన నూతన ట్రాక్ విస్తరణ పనులు ఫిబ్రవరి 10వ తేదీ నాటికి పూర్తి చేసేలా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో రైల్వే, జిఎంసి ఇంజినీరింగ్, ట్రాఫిక్, పట్టణ ప్రణాళిక అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతేడాది నవంబర్ 25 నుండి ట్రాక్ విస్తరణ పనుల కోసం రాకపోకలు నిలుపుదల చేశామన్నారు. ఫలితంగా అరండల్‌పేట, శ్రీనగర్, గుంటూరు వారితోట, డొంకరోడ్ తదితర ప్రాంతాల ప్రజలు కొత్తపేట, బస్టాండ్‌కు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరలో శంకర్ విలాస్ ఆర్‌ఓబి పనులు



మాట్లాడుతున్న కమిషనర్

ప్రారంభం కానున్నందున మూడు వంతెనల వద్ద పనులను ఫిబ్రవరి 10 నాటికి పనులు పూర్తి చేసేలా రైల్వే ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రైల్వే ఏడిఎన్ జగన్మోహనరావు, ఎస్ఎస్ఈ వెంకటేశ్వరరావు, జిఎంసి ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ కళ్యాణరావు, ఏసిపి రెహ్మాన్, ట్రాఫిక్ సిఐ సింగయ్య పాల్గొన్నారు.

సర్వీస్ బ్లాక్ నిర్మాణానికి పచ్చజెండా

రూ.5 కోట్లను వితరణిచ్చిన తులసి రామచంద్రప్రభు - జిజిహెచ్ అభివృద్ధికి ఫలించిన పెమ్మసాని కృషి

రూ.10 కోట్లతో అభివృద్ధి పనులకు ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పేదలకు ఆరోగ్యానికి అండగా నిలిచేందుకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన కృషి ఫలించింది. గుంటూరు ప్రభుత్వాస్పత్రిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వంతో పాటు దాతలను భాగస్వామ్యం చేయాలనే ప్రతిపాదన మేరకు గుంటూరు ప్రభుత్వాస్పత్రి నిర్మాణాల్లో అత్యంత కీలకమైన సర్వీస్ బ్లాక్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అనుమతులిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయంలో సర్వీసు బ్లాక్ నిర్మాణంలో కాంట్రాక్ట్ సంస్థ ఒప్పందం విలువకు వ్యతిరేకంగా రూ.3.12 కోట్ల విలువైన పనులు నిలిపివేసింది. తాజాగా "సెంట్రల్ కిచెన్, హాస్పిటల్ కోసం సర్వీస్ బ్లాక్ నిర్మాణం, గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దుకాణాలు, మెకనైజ్డ్ లాండ్రీ తదితర పనులకు కోసం రూ.10 కోట్లతో పనులు చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు ఇచ్చింది. సర్వీస్ బ్లాక్ లో పూర్తి ఫర్నీచర్, 4 స్ట్రక్చర్ ను తమ సొంత ఖర్చులతో నిర్మాణం చేపడతామని తులసి రామచంద్ర ప్రభు పెమ్మసానికి కొద్ది కాలం క్రితం వివరించారు. కేంద్ర మంత్రి ద్వారా విషయం తెలుసుకున్నాక, సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం సర్వీస్ బ్లాక్ కు "తులసీ రామచంద్ర ప్రభు" పేరు పెట్టేందుకు అంగీకరించింది. మిగిలిన పనులు నిర్మాణాన్ని హైదరాబాద్ కు చెందిన సంస్థకు కాంట్రాక్ట్ బాధ్యతలు అప్పగించింది. దీనిపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లాతోపాటు మిగిలిన ప్రాంతాలకు సంజీవనిగా ఉన్న జీజీహెచ్ నిర్మాణంలో ఇది కీలక ఘట్టమని, తాము గడిచిన ఆరు నెలలుగా నిర్వహించిన సమీక్షల ద్వారా, తమ కృషి ఫలించినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

అనధికార, అక్రమ నిర్మాణాల కూల్చివేత

ప్రజాశక్తి - మంగళగిరి : ఎంటిఎంసి పరిధిలోని మంగళగిరి గ్రామ సర్వేనెం. 134 లోని రత్నాల చెరువు పలు అనధికార అక్రమ ఆక్రమణలకు గురవు తున్నట్లు నగరపాలక సిబ్బంది గుర్తించారు. సదరు ఆక్రమణలను నగరపాలక సంస్థ సిబ్బంది, సోమవారం జె.సి.బి. సహాయంతో కూలగొట్టారు. అక్రమ ఆక్రమణల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే నగరపాలక సంస్థ సిబ్బంది దృష్టికి తీసుకురావడం ద్వారా చెరువులు, నీటి కుంటలు, ప్రభుత్వ భూములు కాపాడవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ విషయంలో నగరపాలక సిబ్బంది కఠినంగా వ్యవహరించాలని సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనరు ఆలిం భాష ఆదేశించారు. కార్యక్రమములో పట్టణ ప్రణాళిక సిబ్బంది వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీలు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు డిప్యూటీ సిటీ ప్లానర్ పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - తెనాలి

పేకాట శిబిరంపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి జూదరులను అరెస్ట్ చేశారు. తెనాలి మండలం అంగలకుదురు పొలాల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్ఐ సీహెచ్ ప్రతాప్‌కుమార్, సిబ్బంది సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. తెనాలి పట్టణం, అంగలకుదురు, దుండిపాలెం గ్రామాలకు చెందిన ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 1.02 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా ఉదయ్ కుమార్

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్, కామర్స్, లా కళాశాల నూతన వైస్ ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎల్. ఉదయ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. గంగాధరరావు ఉదయ కుమార్‌కు నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం ఆయన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆచార్య ఉదయ్ కుమార్ బుద్ధిజం విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ గా, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ గా, రీసెర్చ్ అండ్ డెవల ప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ గా పలు పదవులను ఉదయ కుమార్ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గా నియమితులవడంతో పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్: గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్ ఎంపిక చేసిన న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై ఐదు రోజుల శిక్షణ గుంటూరులో సోమవారం ప్రారంభం అయ్యింది. ఈశిక్షణకు సుప్రీంకోర్ట్ మీడియేషన్, కాన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ నుండి అడ్వకేట్స్ సుదర్శనాసుందర్, జి.శశీదేవి హాజరయ్యారు. తొలుత జిల్లాకోర్టు ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి ఎవిఎల్ సత్యవతి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సత్య వతి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి మాట్లాడుతూ మన రాష్ట్రంలో మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడం అనుకున్న స్థాయిలో జరగట్లేదని, అందుకు చాలా న్యాయబద్ధమైన కారణాలున్నాయని తెలిపారు. మధ్యవర్తిత్వంలో స్థిరాస్తి, వివాహ సంబంధ వివాదాల కన్నా వాణిజ్యపరమైన వివాదాలు ప్రథమస్థాయిలోనే పరిష్కరించడం తేలికని తెలిపారు. శిక్షణకు హాజరైన న్యాయవాదులందరూ మధ్యవర్తిత్వంలో నైపుణ్యాన్ని పెంచుకొని సుప్రీమ్ కోర్ట్ అంచనాలకు తగినట్టు మధ్యవర్తిత్వంలో భాగస్వాములు కావాలని తెలిపారు .

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No: 14/2023

IN

O.S No: 89/2018

ముక్తిపాటి సముద్రాల వేణుగోపాల్ ..డి.హెచ్.ఆర్

Vs

గరిగంటి రాజేష్ ......జె.డి.ఆర్

To

గరిగంటి రాజేష్ తండ్రి వెంకటేశ్వర్లు,
D.No.16-19-47, త్రిపురమల్లువారి వీధి,
పాత గుంటూరు, గుంటూరు జిల్లా

పై నంబరు E.P ని D.H.R E. P. షెడ్యూల్ దాఖలా ఆస్తిని రెగ్యులర్ రిజిస్టర్ చేయించమని కోరుచూ E.P దాఖల నోటీసులు మీకు ఎన్నిసార్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 28-2-2025న ఉదయం 10.30 ని.ల నుండి సాయంత్రం 5 గంటల లోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనిచో E.Pని మీపరోక్షముగా తీర్మానించ బడును.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

డాక్యుమెంటు పోయినది

ది :20,11.2024 న పగడాల పిచ్చయ్య భార్య కోటేశ్వరమ్మ అను వారు piduguralla నందు ఇల్లు మరే క్రమంలో వారికి సంబంధించిన దస్తావేజు సర్వే నెంబర్ 586/398 కల్గిన సంబంధిత దస్తావేజు డాక్యుమెంట్ నెంబర్ 1775/1989 SRO ఎక్కడో పడిపోయినది . కావున ఎవరికైనా దొరికినా ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేసి ఇవ్వగలరు.

PH.NO 9000063109 & 9912298374

మార్కు లిస్టు పోయినది

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి సాయి కుమార్ రెడ్డి తండ్రి కొండారెడ్డి కు చెందిన ఇంటర్మీడియట్ మరియు బిటెక్ ఇంజనీరింగ్ కు సంబంధించిన సర్టిఫికెట్స్ 11-01-2025వ తేదీన దాచేపల్లిలోని తంగెడ వెళ్లేందుకు బస్ స్టాప్ వద్ద బస్ కోసం ఎదురుచూస్తూ బస్ ఎక్కి వెళ్లే సమయంలో దాచేపల్లి లో నా సర్టిఫికెట్స్ కలిగి ఉన్న కవరు పోయినది.ఎవరికైనా దొరికిన యడల ఈ కింది అడ్రస్ కు తెలుపగలరు.

ఇట్లు
తిమ్మారెడ్డి సాయికుమార్ రెడ్డి
సెల్ నెంబర్. **95020 48076**

Court Notice
IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
O.S.No:58/2023

Between:-
Vasa Satya Narayana ...Plaintiff
And
Subrahmanyeswara Swamy Rice Mill, rep.by it's Managing Partner Vudatha Peddanna and Others ... Defendants

To:

D-5: Vudatha Lakshini Meenakshi, W/o.Late Nageswara Rao Partner of Subrahmanyeswara Swamy Rice Mill,
D-6: Vudatha Jagadeesh,S/o. Late Nageswara Rao, Partner of Subrahman yeswara Swamy Rice Mill,Both are R/o. Door No 1-8-24,Zandachttu Bazar, Gujjanagundla, Guntur(City& Dt).

పై నెంబరు దావాను వాది తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో 5&6వ ప్రతివాదులు అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా సమన్లు పంపిచినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.03-02-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా చట్టప్రకారం మీపరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలము గా తెలియపరచడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదాతేదీ: 03-02-2025

ఎ.ఆంజనేయ ప్రసాద్,
వాదితరపు అడ్వకేట్, గుంటూరు.

పత్రికా ప్రకటన

నా క్లయింటు అయిన జొన్నలగడ్డ ప్రభాకర్ గారి కుమార్తె జొన్నలగడ్డ రేఖ భర్త గోవిందు సురేంద్ర, డోర్ నెం. 24-7-236, మాగుంట లేఅవుట్, రెయిన్‌బో స్కూలు ఎదురు, దర్గా మిట్ట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524003, వారి సమాచారము మేరకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా,

పైన తెలిపినటువంటి జొన్నలగడ్డ రేఖకు ఆమెకు షెడ్యూలు దాఖలా ఆస్తిని ఆమెకు వరుసకు నాయనమ్మ అయినటువంటి జనుమాల దావీదు గారి అవివాహిత కుమార్తె అయిన జనుమాల దయావతి గారు నా క్లయింటు పేరిట ది.31-03-2006వ తేదీన తన చివరి వీలునామాను వ్రాయించి ది. 07-04-2006వ తేదీన మరణించినారు. ఆమె మరణానంతరం సదరు వీలునామాలోని అంశముల ప్రకారం షెడ్యూలు దాఖలాస్తి సర్వసంపూర్ణ హక్కు భుక్తములతో సంక్రమించిన విక్రయ దస్తావేజు 615/1955, గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయం 1వ పుస్తకం, 568వ వాల్యూమ్, 247, 248 పుటలలో 615/1955 తేది. 21-03-1955రుగా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు ఆస్థి తాలూకు ఒరిజినల్ దస్తావేజులు శిథిలమైనది. కావున సదరు విక్రయ దస్తావేజు 615/1955రు గురించి గానీ అందులోని ఆస్తిని గురించి గానీ, ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల క్రింది చిరునామా వారిని ఒక వారంలోగా సంప్రదించగలరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

గుంటూరు డి॥ గుంటూరు సబ్॥ డి॥ యిలాకా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటి, 6/13 బ్రాడీపేట ఏరియాలోని వార్డు నెం. 2రు, టౌన్ సర్వే నెం. 67, 68ర్లులో సర్వే నెం. 67రు లోని డోరు నెం. 5-94-9/1 రుగా గల రెండు పోర్షన్స్ గల ఆర్.సి.సి. డాబా యిల్లు స్థలమునకు హద్దులు : (అసిస్మెంట్ నెం.1021024802 రు)

తూర్పు : అడుగులు 40లు॥ వెడల్పు గల రోడ్డు
దక్షిణం: జనుమాల విశ్వప్రియన్, మరియు విద్యాసాగర్ల తాలూకు ఆస్థి
పడమర : కూచిపూడి లూథరన్, జెన్ను తాలూకు ఫ్లాటు నెం. 26రు స్థలము
ఉత్తరం : గురిండపల్లి యాకోబ్ తాలూకు ఫ్లాటు నెం. 40రు స్థలము.

యీ హద్దుల మధ్య చ.గ. 360లు లేక చ.మీ. 302.4ర్లు నివేశన స్థలము అందలి రెండు పోర్షన్స్ గల ఆర్.సి.సి. డాబా యిల్లున్నూ, సదరు యింటికి సంబంధించిన కలప, కప్పు, తలుపులు, కిటికీలు, ద్వారబంధములు, కరెంటు కనెక్షన్ డిపాజిట్, లెట్రిన్, బాత్రూమ్, మున్సిపల్ కుళాయి, కరెంటు యస్.సి.నెం. 1111400005790 రుగా గల కరెంటు కనెక్షన్ హక్కు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, మున్సిపల్ కుళాయి కనెక్షన్ హక్కు వగైరా యావద్విశిష్టములతో సహా...

స్థలం : గుంటూరు
తేది : 20-01-2025

తెలికేపల్లి హేమంత్ రామకుమార్
అడ్వకేట్, చిలకలూరిపేట.
సెల్ : **98861 54524**

ది గుంటూరు పోస్టల్ & బి.యస్.ఎన్.ఎల్. ఎంప్లాయిస్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్ట్ & క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు.

Regd. No. AMC/GNT/DCO/2014/3431

సంఘ సభ్యులకు విజ్ఞప్తి

పై సంఘము యొక్క ఇద్దరు (2) పాలకవర్గ సభ్యులు రిటైర్ అగు సందర్భంగా ఏర్పడిన ఖాళీల భర్తీకి గాను ఎన్నికలు తేది : 16-02-2025న (ఆదివారం) జరుగును. ఈ ఎన్నికలలో ఓటుహక్కు వినియోగించుకొనుటకు అర్హత కలిగిన సభ్యుల జాబితాను సొసైటీ ఆఫీసు నందలి నోటీసు బోర్డులో సభ్యుల పరిశీలన కొరకు తేది : 21-01-2025 నుండి ఉంచబడును. ఈ జాబితాపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో వారు తగిన ఆధారాలతో తేది : 21-01-2025 నుండి 28-01-2025 లోపు సంఘ కార్యాలయము డోర్ నెం. 4-1-33/ఎ, 4వ లైను, లక్ష్మీపురం కమలేష్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ ఎదురుగా, గుంటూరు-7. ఫోన్ నెం. 0863 - 2221000 నందు పనివేళలలో హాజరై తెలియజేయగలరు.

తేది : **20-01-2025** **బండారు సుబ్బారావు, ఛైర్మన్**

శ్రీ మాదిశెట్టి మహాలక్ష్మమ్మ గార్లపాటి రంగమ్మ గార్ల ధర్మసత్రము
ఏటుకూరు (గ్రా), గుంటూరు (రూరల్), గుంటూరుజిల్లా.

e-Procurement Tender

R.C.No. A4/ENDWGADMOWRKS/04/2024 Dt. 19-12-2024

శ్రీ మాదిశెట్టి మహాలక్ష్మమ్మ గార్లపాటి రంగమ్మ గార్ల ధర్మసత్రము పునర్నిర్మాణము (డార్మిటరీ హాల్) మిగులు పనులు కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు : పోతుల రామకోటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి,
దేవాదాయశాఖ. సెల్ : 94405 25174.

కోర్టు సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 4 వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)గారి కోర్టులో
OS.No.206/2022

బిట్వీన్:
పెరల్ బెవరేజస్ లిమిటెడ్ .....వాది
మరియు
శ్రీ వెంకటేశ్వర ఏజన్సీస్ మరియు ఇతరులు .....ప్రతివాదులు

టు,

D-1: M/s.Sri Venkateswara Agencies, rep.by its Prop Mudiyam Rajendra Prasad Reddy, S/o. Venkata Narsi Reddy,B1-103, 2nd Lane, Old Pattabhipuram, Guntur-522004.
D-2: Mr Mudiyam Rajendra Prasad Reddy, S/o Venkata Narsi Reddy,Prop of M/s. Sri Venkateswara Agencies, House No. 26-32-38, 6/1, Near SBH Bank, A.T.Agraharam, Guntur-522004, Cell #8008222349, 9490447029, 8919867988 & 9440508031.

పై నెంబరు దావాలో 1&2 ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన 1&2 ప్రతివాదులు ది. 31-01-2025 న ఉదయం గంటల. 10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

వాయిదా తేది:31-01-2025

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)


అవుతు రమాదేవి, ఆరెగకూటి అశోక్ రెడ్డి,
వాది తరపు అడ్వకేట్స్, గుంటూరు,
సెల్ నెం. **9848197118**



అటవీ ప్రాంతంలో పులి జాడ కనిపించలేదు

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని తుమ్మకోట గ్రామ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరించి ఆవుల మందలోని దూడపైదాడి చేసిందని పశువుల కాపరులు ఆదివారం వెల్లడించిన సమాచారంతో మాచర్ల అటవీ శాఖ సిబ్బంది సోమవారం ఉదయం తుమ్మకోట నుంచి 15 మంది గ్రామస్తులను తీసుకుని పరిశీలన చేపట్టారు. పులి దాడి చేసిన ప్రాంతమైన నెమలిశెల తుమ్మకోటకు ఐదు కిలోమీటర్ల దూరం ఉండగా ఘటనస్థలిలో పులిజాడగాని, ఆనవాళ్లుగాని కనిపించలేదని సిరిగిరిపాడు సెక్షన్ బీట్ ఆఫీసర్లు విజయనిర్మల, సత్యనారాయణ చెప్పారు. లేగ ఆవు దూడ కొద్దిపాటి గాయంతో ఉండడంతో తాము గమనించి పశువుల కాపరులకు అప్పజెప్పినట్లు తెలిపారు. గాయంతో లేగ దూడ అరుపులకు ఆవుల మంద చల్లాచెదురు కావడంతో పశువుల కాపర్లు పులి దాడి చేసిందని అనుమానంతో భయాందోళనకు గురయ్యారని చెప్పారు. పరిశీలనలో చెక్‌పోస్ట్ హెల్పర్ శివ నాయక్, లింగయ్య, నాసరయ్య ఉన్నారు.



చిన్నారుల కాళ్లపై గాయాలు

కుక్కల దాడిలో ఐదుగురు చిన్నారులకు గాయాలు

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక మున్సూర్‌షా పేటలో సోమవారం వీధి కుక్కల దాడి చేయగా ఐదుగురు చిన్నారులు గాయపడ్డారు. మధ్యాహ్నం వేళ ఇంటి బయట ఆడుకుంటున్న వారిపై కుక్కల గుంపు దాడి చేయగా గమనించిన తల్లిదండ్రులు వాటిని తరిమేశారు. అయితే అప్పటికే గాయపడిన షేక్ జానీబేగం, నాగుల్‌మీరా, హర్ష, అఖిల్, సిద్దును స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. దీనిపై నగర పంచాయతీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్ మాట్లాడుతూ గతంలోనూ దాచేపల్లిలోని పలు ప్రాంతాల్లో పిల్లలపై కుక్కలు దాడి చేశాయని, కుక్కలను నియంత్రించాలని అధికారులను కోరినా పట్టించుకోలేదని చెప్పారు. ఇప్పటికైనా స్పందించాలన్నారు.

తిరునాళ్ల సందర్భంగా ఎడ్ల పందేలు

ప్రజాశక్తి - దుర్గి

మండల కేంద్రమైన దుర్గిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల సందర్భంగా సోమవారం తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. పోటీలను మాచర్లకు చెందిన రవితేజ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీకాంత్ ప్రారంభించారు. పోటీలకు ఆరు ఎడ్ల జతలు పాల్గొనగా రసవత్తరంగా సాగిన పోటీలను చూడ్డానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండిరైతులు భారీగా తరలివచ్చారు.



సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలి

పల్నాడు జిల్లా కలెక్టర్‌కు భవన నిర్మాణ కార్మిక సంఘం వినతి



విలేకర్లకు వివరాలు చెబుతున్న నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన పెళ్లి కానుకలు, ప్రమాద, సహజ మరణాలకు సంబంధించిన పరిహారం ఏడాది కాలంగా రావటం లేదని పల్నాడు జిల్లా భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నాయకులు చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో సోమవారం విన్నవించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు టిడిపి హయాంలో 2014-19 చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక పేరుతో సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే నిధులను నిలిపివేశారని చెప్పారు. నిలిపివేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు, మాట్లాడుతూ 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను 1214 మెమోద్వారా పూర్తిగా నిలిపేస్తూ కార్మికులకు తీరని ద్రోహం చేసిందన్నారు. వైఎస్ఆర్ బీమా, జగనన్న పెళ్లి కానుక ద్వారా రూ.లక్ష ఇస్తామనే హామీని విస్మరించిందన్నారు. సంక్షేమ బోర్డు పథకాల పునరుద్ధరణకు అడ్డుగా ఉన్న 1214 మెమోను రద్దు చేయాలని, బోర్డు ద్వారా కార్మికులకు రావాల్సిన 14 రకాల సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. 2019 నుండి పెండింగ్‌లో ఉన్న క్లెయిములను చెల్లించాలని, దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.ఆంజనేయులు, బి.బాలకోటయ్య, కె.సురేష్, డి.శివకుమారి పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

పజాశక్తి-సత్తెనపల్లి

పల్నాడు జిల్లా భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం క్యాలెండర్‌ను సంఘం గౌరవ అధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ సోమవారం స్థానిక పుతుంబాక భవన్ ఆవరణలో ఆవిష్కరించారు. సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాద్‌రావు, కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, నాయకులు కె.ఆంజనేయులు, సురేష్, ఏసు, కొండలు, వి.ఆంజనేయులు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ పాల్గొన్నారు.

కష్టకాలంలో పనిచేసిన వారిని విధుల్లోకి తీసుకోండి : సిఐటియు

ప్రజాశక్తి- మాచర్ల



కోవిడ్ కష్ట కాలంలోనూ ప్రాణాలను లెక్కచేయక పారిశుధ్య సేవలందించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు నాయకులు బి.మహేష్ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబుకు మంగళవారం వినతి పత్రం అందించారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 10 నెలల జీతాలు చెల్లించాలన్నారు. ఈ విషయంపై కమిషనర్‌తోపాటు మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, సానుకూలంగా స్పందించాలని విన్నవించారు.

గౌరవ వేతనానికి నోచని సర్పంచ్‌లు, కౌన్సిలర్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తమకు 10 నెలలుగా గౌరవ వేతనాలు అందడం లేదని సర్పంచులు అంటున్నారు. మండలంలో 21 మంది సర్పంచులు ఉండగా ఒక్కొక్కరికి ప్రతినెలా రూ.3 వేలు రావాల్సి ఉంది. గత ప్రభుత్వంలోనూ ఈ గౌరవవేతనాన్ని క్రమంగా విడుదల చేయకుండా ఇబ్బందులు పెట్టగా పలుమార్లు నిరసనలూ తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతా తమ సమస్య పరిష్కారం కాలేదని విమర్శిస్తున్నారు. మరోవైపు మున్సిపల్ కౌన్సిలర్లు సైతం ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. చిలకలూరిపేట పట్టణంలో మొత్తం 38 మంది కౌన్సిలర్లు, ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులు ఉన్నారు. గౌరవవేతనం కింద ఛైర్మన్‌కు రూ.12 వేలు, వైస్‌ఛైర్మన్‌కు రూ.5 వేలు, కౌన్సిలర్‌కు రూ.2500 చొప్పున ప్రతినెలా ఇవ్వాల్సి ఉన్నా వీరికీ ఏడాదిగా అందడం లేదని కౌన్సిలర్లు చెబుతున్నారు.

జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో కె-రిడ్జ్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

10వ జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారని పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ఏరోస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీల్లో పోటీలు జరగ్గా అండర్-14 కేటగిరీలో తమ పాఠశాల విద్యార్థులు కరణం కార్తికేయ, నందిపాటి మోక్షిత్, షేక్ మొహమ్మద్ వహీద్, కాకర్ల మోక్ష రామ్ చరణ్ ప్రథమ, తృతీయ బహుమతులు సాధించారని చెప్పారు. పతకాలు సాధించిన వారితోపాటు వీరికి శిక్షణిచ్చిన ఫిరోజ్ ఖాన్‌ను ఛైర్మన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపాల్ జి.బర్నబాస్, క్యాంపస్ ఇన్‌ఛార్జి కోట బాపూజీ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ పుట్ట హేమంత్, పీడీ కిషోర్ అభినందించారు.



పల్నాడు జిల్లా ఆస్పత్రిలో లేబొరేటరీ, డయాలసిస్ యూనిట్

శంకుస్థాపన చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని జిల్లా వైద్యశాలలో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ, అపోలో డయాలసిస్ యూనిట్‌కు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జిల్లా వైద్యశాలలో రూ.1.30 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ, రూ.36 లక్షలతో డయాలసిస్ యూనిట్‌ను ఏర్పాటుకు నిధులు కేటాయించామన్నారు. వీటి ద్వారా రక్త పరీక్షలు సులభతరంగా అవుతాయని చెప్పారు. కొత్తపాలెం నుండి కోటప్పకొండ వరకు రోడ్డు మరమ్మతుల కోసం రూ.4 కోట్లు కేటాయించారన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎల్.వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కె.శ్రీనివాసరావు, కె.విజయ్‌కుమార్, బి.విశ్వేశ్వరావు, వి.రవీంద్ర, హనుమప్రసాద్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

అర్జీలను సత్వరం పరిష్కరించండి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చే ఫిర్యాదులన్నింటినీ సకాలంలో పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా ప్రజల నుండి 32 అర్జీలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డిఆర్ఓ మురళి తదితరులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో ప్రజలు సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారని, వారి ఇబ్బందులను సావధానంగా విని, సత్వరం పరిష్కరించాలని చెప్పారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు తదితరులు

సర్వేలను త్వరగా పూర్తి చేయాలి

సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్ నుండి సోమవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు 426 ఉన్నాయని వాటిలో 157 పాక్షికంగా, 256 పూర్తిస్థాయిలో పని చేస్తున్నాయని, 19 అసలు ప్రారంభం కాలేదేని చెప్పారు. పాక్షికంగా పని చేస్తున్న కేంద్రాలు ఫిబ్రవరి-15 నాటికి పూర్తిస్థాయిలో పని చేయాలన్నారు. ప్రారంభం కానీ కేంద్రాల విషయంలో వివరాలు సేకరించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. సోమవారం నుండి 25వ తేదీ వరకు, 27 నుండి 31వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులను అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని, ఆరేళ్లలోపు పిల్లలను నమోదు చేయాలని చెప్పారు. ప్రతినెలా 5 రోజుల పాటు ఈ ప్రక్రియ ఉంటుందన్నారు. సమీక్షలో మండల ప్రత్యేకాధికారులు బాలునాయాక్, భాస్కరరెడ్డి, మురళి, కుముదిని, సంజీవరావు, ఆంజనేయులు, భానుకీర్తి, సుబ్బారాయుడు, సిద్దలింగమూర్తి, తమ్మాజీరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా హౌసింగ్ అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలపై అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. రూఫ్‌లెవల్ పూర్తి అయిన ఇళ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంక్ లింకేజ్ రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు ప్రతివారం నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. క్యాటిల్ షెడ్స్ మంజూరు అయిన వాటిలో 50 శాతం కూడా పూర్తి కాలేదని, ఈ వారంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. ఎంఎస్ఎంఇ సర్వే నవంబర్‌లో ప్రారంభం అయిందని, ఇంత వరకు పూర్తి కాలేదని వేగవంతం చేయాలన్నారు. ఆధార్ స్పెషల్ క్యాంపెన్ లో పిల్లలను



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

నమోదు చేయించాలన్నారు. పనులు మంజూరై, ఇంకా ప్రారంభించని వాటి స్థానంలో కొత్త పనుల ప్రారంభానికి 48 గంటల్లో అనుమతులు కోరితే మంజూరు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సక్షమ్ ద్వారా మంజూరు చేసిన తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణాలు డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాల్సి వున్నా ఇప్పటి వరకు పూర్తి కాలేదని, త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోషణ్ వాటికల ఏర్పాటు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మంజూరు చేసిన కిచెన్ గార్డెన్లు, టాయిలెట్లు రిపేర్లు, మంచినీటి సౌకర్యం, రెయిన్ వాటర్ హార్వేస్టింగ్ తదితర పనులను సంబంధిత ఇంజినీరింగ్ శాఖల ద్వారా వెంటనే ప్రారంభించేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అలాగే సిసి రోడ్లు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 ఇళ్ల నిర్మాణాలకు లబ్దిదారుల గుర్తింపు, జిల్లాలో ఆర్టిఫిషియల్ లింబ్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు ఫిబ్రవరి 4 నుండి 12 వరకు క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందని, పిడబ్ల్యూడీలు, సీనియర్ సిటీజన్లకు చేతికర్రలు, కృత్రిమ అవయమ పరికరాలు తయారు చేసి అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇతర సమాచారం కోసం 9389537925 ను సంప్రదించాలన్నారు. ఎన్‌టిఆర్ హెల్త్ ఫించన్ , దివ్యాంగులు ఫించన్ పొందుతున్న వారు రీ వెరీఫికేషన్ చేయించుకోవలసి వుందన్నారు. వినికిడి , కంటి చూపు లోపం వున్న వారికి ఈనెల 22న తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని , ఫిబ్రవరి 4న గుంటూరు జీజీహెచ్‌లో యన్‌టీ ఆర్ హెల్త్ ఫించన్, దివ్యాంగులు ఫించన్ పొందుతున్న వారందరికీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రీ వెరిఫికేషన్ అయిన తరువాతనే ఫించన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలి

మహానాడు, సుందరయ్య నగర్‌లో సిపిఎం బృందం పర్యటన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ప్రభుత్వ భూములలో ఇళ్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ ప్రాంతంలోని మహానాడు, పుష్కర కాలనీలలో సిపిఎం నాయకులతో కలిసి, పర్యటించి, ఇళ్ల పట్టాల కోసం పేదలు ఉద్యమించాలని అయిన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ తాడేపల్లి ప్రాంతంలో పాద యాత్ర చేస్తున్న సందర్భంలో తాము అధికారంలోకి వస్తే, పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని వాగ్దానం చేశారని, సీతానగరంలో ఇళ్ల పట్టాల శిలాఫలకాన్ని ఆవిష్కరించారని ఆయన గుర్తు చేశారు. లోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటి స్థలం మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ప్రభుత్వం ప్రకటించిన విధంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా రూ.294 కోట్లతో సుందరయ్య నగర్ మహానాడు ప్రాంతాలలో కృష్ణానదికి రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు నిధులు కేటాయించామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని అన్నారు. వెంటనే కృష్ణా నదికి రిటైనింగ్



సుందరయ్య నగర్ లో పేదలతో మాట్లాడుతున్న పాశం రామారావు

వాల్ నిర్మాణం చేపట్టి, ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుష్కరాల సమయంలో ప్రభుత్వ స్థలాలలో ఇల్లు వేసుకున్న పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని ఆయన కోరారు. తాడేపల్లి పట్టణ ప్రాంతంలోని సుందరయ్య నగర్, మహానాడు, నులకపేట, అమరా రెడ్డి కాలనీ, పిడబ్ల్యుడి కాలువ కట్టలపై నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కొట్టే కరుణాకర రావు, బొబ్బిలి రామారావు, నారిన నాగేశ్వరరావు, మేరీ పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ ఆర్ట్ గ్యాలరీ నిర్మిస్తాం

సూర్య శిల్పశాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సినీ రంగ ప్రముఖులతో పాటు తాము రూపొందించిన కళాకృతులతో తెనాలి కీర్తిని చాటిన సూర్య శిల్ప శాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు పద్మశ్రీ అవార్డుకు అర్హులని మాజి మంత్రి నన్నపనేని రాజకుమారి అన్నారు. రూరల్ గ్రామం కంచర్లపాలెంలో కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటుచేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా విగ్రహా విష్కరణలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజకుమారి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రముఖుల విగ్రహాలతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ విగ్రహాలను కాటూరి కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శించడం కన్నులపండుగగా ఉందన్నారు. రాజధాని అమరావతిలో కాటూరి ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా విగ్రహాలను ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని కాటూరి శిల్ప శాల వ్యవస్థాపకులు, సిబ్బందిని కొనియాడారు. కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాటూరి ఆర్ట్ గ్యాలరీ ద్వారా తెనాలి ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలన్నదే శిల్పశాల ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సహకరిస్తే మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి శిల్పాల రూపకల్పనకు కృషి చేస్తామన్నారు. దేశం గర్వించే విధంగా కాటూరి ఆర్ట్ గ్యాలరీని నిర్మిస్తామన్నారు. అనంతరం గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ తమ



రతన్ టాటా విగ్రహాలను ఆవిష్కరించిన మాజి మంత్రి నన్నపనేని రాజకుమారి

హస్తకళ నైపుణ్యంతో వందలాది ప్రతిమలు రూపకల్పన చేస్తూ పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కాటూరి వెంకటేశ్వరరావు అభినందనీయులన్నారు. సూర్య శిల్పాశాలలో రూపుదిద్దుకున్న ప్రతిమల్లో జీవం ఉట్టిపడుతుందన్నారు. తెనాలి కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళ్లాలని ఆకాక్షించారు. తండ్రికి తగ్గ తనయులుగా కాటూరి రవిచంద్ర, శ్రీ హర్షలు మరింత ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు.

మంత్రి లోకేష్ కార్యాలయ హామీతో ధర్నా వాయిదా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలపై సోమవారం తెనాలి ఇన్సూరెన్స్ కార్యాలయం వద్ద నిర్వహించాల్సిన పసుపు రైతుల ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర పసుపు రైతు సంఘం కన్వీనర్ జొన్న శివశంకరరావు తెలిపారు. సోమవారం ఎపిఎస్ఆర్టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది క్రితం జరిగిన దుగ్గిరాల అగ్నిప్రమాద ఘటనలో నష్టపోయిన పసుపు రైతుల సమస్య పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ కార్యాలయం నుంచి వచ్చిన హామీపై రైతులతో నిర్వహించాల్సిన ధర్నా ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. దుగ్గిరాల ఘటనపై పసుపు రైతులకు బీమ దక్కకపోవడం శోచనీయమన్నారు. నష్టపరిహారానికి సంబంధించి రైతులకు అందాల్సిన బీమాతో పాటు రూ. 7 వేలు నష్టపరిహారం చెలిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు గతంలో హామీ ఇచ్చారన్నారు. పలు ప్రజా సంఘాలతో కలిసి స్థానిక మారిస్ పేటలోని న్యూ ఇండియా ఇన్స్యూరెన్స్ బ్యాంకు అధికారులతో చర్చలకు వెళ్ళినా వారు స్పందించలేదన్నారు. 15 రోజుల్లో రైతులకు అందాల్సిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున రైతులతో కలసి ధర్నా చేపడతామన్నారు. బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వెంకట్రామయ్య మాట్లాడుతూ కోల్డ్ స్టోరిజి అగ్నిప్రమాద ఘటనలో సుమారు 1.44 లక్షలు బస్తాలు దగ్ధమయ్యాయన్నారు. దీనిపై నారా లోకేష్ స్వయంగా క్వింటాకు రూ. 7 వేలు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. నష్టపరిహారం దక్కక రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు ప్రభుత్వంతో జరుపుతున్న సంప్రదింపులు ఫలిస్తాయని రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఘటనపై వేసిన ప్రభుత్వ కమిటీలు కూడా సమగ్ర



మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

వివరణ ఇవ్వలేకపోతున్నాయన్నారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతు ఒక పక్క అకాల వర్షాలు, మరోపక్క అగ్నిప్రమాద ఘటనలు పసుపు రైతులకు గోడ దెబ్బ, చెంప దెబ్బల్లా సమస్యలు చుట్టుముడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ రైతు సంఘం అధ్యక్షులు ముద్దన సాంబశివరావు, పోతురాజు కోటేశ్వరరావు, ఆర్టిసి విశ్రాంత పెన్షనర్ల జిల్లా నాయకులు కన్నెగంటి శివ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు మూడ్రోజులు అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని మూడు వంతెనల వద్ద సంగంజాగర్లమూడి నుండి నాజ్ సెంటర్ రిజర్వాయర్‌కి త్రాగునీటి సరఫరా జరిగే 700ఎంఎం డయా సిఐ పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపడుతున్నందున ఈనెల 23, 24, 25 తేదీల్లో నాజ్ సెంటర్ రిజర్వాయర్ పరిధిలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 23వ తేదీఉదయం సరఫరా అనంతరం పనులు చేపడతారని, 25న సాయంత్రం పాక్షింగా, 26న యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. కావున రిజర్వాయర్ పరిధిలోని పొత్తూరివారితోట, గుంటూరువారితోట, కొత్తపేట, రాజాగారితోట, సాంబశివరావుతోట, రామిరెడ్డితోట, ప్రకాష్ నగర్, రైలుపేట, గణేష్‌రావుపేట, అహ్మద్‌నగర్, శీలం వారి వీధి, లాలాపేటలో కొంత ప్రాంతం, పట్నంబజార్ లోని కొంత ప్రాంతం, చౌత్ర సెంటర్‌లోని కొంత ప్రాంతం, ఏటుకూరు మెయిన్‌రోడ్, చిన్న బజార్‌లోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని, ప్రజలు తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

ఉద్యోగుల్ని వేధిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ డి.నాగకార్తిక్‌పై చర్యలు తీసుకోవాలని ఎపిఎన్‌జిఒ అసోసియేసన్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసరావు కోరారు. ఈమేరకు అసోసియేషన్ నాయకులు సోమవారం డిఎంహెచ్‌ఒకు వినతిపత్రం అందజేశారు. నాగకార్తిక్ ఉద్యోగుల సంబంధించిన అంశాలను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుతూ ఉద్యోగుల్ని మానసికంగా, ఆర్థికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని, వెంటనే విధుల నుండి సస్పెండ్ చేసి, క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. హెల్త్ విజిటర్‌గా విధులు నిర్వహించి, గతేడాది ఎప్రిల్ 30న ఉద్యోగ విరమణ చేసిన పి.పద్మావతికి రావాల్సిన పదవీ విరమణ ప్రయోజ నాలకు సంబంధించి నేటికీ చెల్లింపు వ్యవహారాలు పూర్తి చేయలేదన్నారు. అలాగే మంచాల ఏసుదాసు 2014 మే 10వ తేదీన మరణించగా నేటి వరకూ వారి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక ప్రయోజనం చెల్లింపు చేయలేదన్నారు. పి.రమాదేవి అనే హెల్త్‌విజిటర్ జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వగా, ఆ రిపోర్ట్‌ను పైఅధికారులకు సమర్పించి పోస్టింగ్ పొందటానికి నాలుగు నెలల సమయం జాగుచేసి, సెలవను వృధా చేశాడన్నారు. సదరు సీనియర్ అసిస్టెంట్ నాగకార్తిక్ ఉద్యోగులు అందరూ ఫిర్యాదు చేస్తున్నందున తగిన విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి, నాగకార్తిక్‌ను సస్పెండ్ చేస్తామని డిఎంహెచ్‌ఒ హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూర్‌షరీఫ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్యామ్‌సుందర్‌శ్రీనివాసరావు, సిటీ అధ్యక్ష, కార్యదర్శులు సూరి, కళ్యాణకుమార్ పాల్గొన్నారు.


ఆర్‌విఆర్‌లో అటల్ అధ్యాపక శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు



శిక్షణను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్


మెరుగైన విద్యా బోధనకు నిపుణుల బృందంచే నిర్వహించే శిక్షణా తరగతులు దోహదపడతాయని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు డార్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎఐసిటిఇ)- అటల్ సహకారంతో 'ఇంట్రడక్షన్ టూ జెనెరేటివ్ ఏఐ మోడల్స్ అండ్ అప్లికేషన్స్' అనే అంశంపై జాతీయ స్థాయిలో ఆరురోజుల పాటు జరగనున్న అధ్యాపక శిక్షణా తరగతులు ఆర్‌విఆర్‌లో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతుల్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ ప్రారంభించారు. కృత్రిమ మేధా (ఏఐ) అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సాహించాలని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్, డాక్టర్ కొండబోలు కష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న ఈ శిక్షణా తరగతులకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 225 మంది అధ్యాపక బృందం పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.



పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఒకటో డివిజన్ కార్యాలయం వద్ద హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం రెండవ డివిజన్ పరి ధిలోని చంద్ర మౌళి కూరగాయల మార్కెట్, చికెన్ షాపులు, చేపల మార్కెట్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణను పరిశీలించారు. అక్కడ స్థానికులతో మాట్లాడారు. అన్న క్యాంటీన్‌ను సందర్శించి నాణ్యత ప్రమాణాలను, వ్యక్తిగత మురుగు దొడ్ల నిర్వహణను పరిశీలించారు. స్థానిక చీరాల రోడ్డు, పెదనందిపాడు రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను.. డంపింగ్ యార్డును తనిఖీ చేశారు.



ప్రభుత్వ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతి నిర్వహించాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి మహర్షి, కనక దాసు, వడ్డే ఓబన్న జయంతిలను అధికారికంగా నిర్వహిస్తోందని.. ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్ జయంతిని కూడా అధికారికంగా నిర్వహించడమే కాక, సెలవు దినంగా ప్రకటించాలని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు బి.శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎన్నార్టీ సెంటర్లోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుగాలి ప్రజల అత్యంత ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహరాజ్ అని చెప్పారు. ఆయన జయంతిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హర్యానా, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై పునరా లోచన చేసి ఆ రోజు సెలవు దినంగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వి. కోటా నాయక్, నాయకులు ఎం.వెంకటేష్ నాయక్, కె.వాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-అచ్చంపేట

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సైనికుడు చల్లా కోటేశ్వరరావు(సీకే రావు) కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ టిడిపి బీసీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ దేవుళ్ల మల్లికార్జునరావు సోమవారం పరామర్శించారు. సీకే రావు చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు.

రామబ్రహ్మానికి డాక్టరేట్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణానికి చెందిన సాహితీవేత్త దీవి రామ బ్రహ్మంనకు గౌరవ డాక్టరేట్ లభించింది. తెలుగు సంస్కృతి, సాహితీ సేవా ట్రస్ట్ వారు రామబ్రహ్మం చేసిన సాహితీ కృషికి ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. విజయవాడలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారం ప్రదానం చేశారు.



పాడి రైతులకు 21 రోజుల్లోనే బీమా పరిహారం

నడిగడ్డలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశువులు చనిపోతే 21 రోజుల్లోనే పాడి రైతులు, జీవాల పెంపకందారులకు బీమా పరిహారం అందిస్తున్నామని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంది కాబట్టే పశు పోషకులకు ఆపన్న హస్తం అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. పశువులు, జీవాలకు గోకులం షెడ్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతీ గ్రామానికి 2గోకులాలు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినుకొండ మండలం నడిగడ్డలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశుఆరోగ్య శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఆవులు, గొర్రెలకు స్వయంగా టీకాలు వేశారు. గోకుల షెడ్లు, బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు, పశు బీమా, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలు, లింగ నిర్ధారిత వీర్యం, పిండ మార్పిడి పరిజ్ఞానం తదితర పథకాలపై రైతులకు పశు సంవర్ధకశాఖ అధికారులు, వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ.. 20 నుంచి 31 వరకు గ్రామాల్లో నిర్వహిస్తు న్న ఉచిత పశు ఆరోగ్యశిబిరాలను రైతులు, పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశువులకు వైద్యం, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం నట్టల నివారణ మందులైనా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. గోపాల మిత్రలకు జీతాలు కూడా ఇవ్వలేదని, ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. జగన్ పశు వులకు బీమా కూడా చేయించలేదని, రాష్ట్రంలో 45 వేలకుపైగా గేదెలు చనిపోతే ఒక్కదానికి కూడా బీమా చెల్లించకుండా రైతులకు అన్యాయం చేశారన్నారు. ఉచితబీమా హామీని గాలికి వదిలేసిన ప్రబుద్ధుడని ఎద్దేవా చేశారు.









నాగిరెడ్డిపాలెం గ్రామంలో పశు వైద్య శిబిరం

బెల్లంకొండ: మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యులు బాలకృష్ణారెడ్డి వైద్య పరీక్షలు చేశారు. గ్రామానికి చెందిన 70 పశువులకు చికిత్స అందజేశారు.

ఉచిత పశువుల ఆరోగ్య శిబిరాలు

దాచేపల్లి : మండలంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సోమవారం పశుసంవర్ధక శాఖ ఏడీ బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. మండల పరిధిలోని శ్రీనగర్, అలుగుమల్లుపాడు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంలో దూడలు 72, వంద గేదెలకు నట్టల నివారణ మందులు అందజేశారు. 200 గొర్రెలకు నట్టల నివారణ, 300 గొర్రెలు టీకాలు వేశారు. గ్రామాల్లో ఎదకురాని 50 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివంగుల పెద్ద బిక్షాలు, నూకన కాశయ్య, మారం శ్రీరామ్మూర్తి, శివంగుల లక్ష్మయ్య, కూరెల రామకృష్ణ, కటారి సైదులు, మాశెట్టి పుల్లారావు, డాక్టర్ ఎన్.చెన్నయ్య, ఎల్ఎస్ఏలు చంద్రశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

ఈపూరు : పశు వైద్యులు సునీత, వి.గోపాల్ నాయక్ వైద్య బందం ఆధ్వర్యంలో మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్ళ, ఉప్పరపాలెం గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ముప్పాళ్ల గ్రామంలో పశువైద్య శిబిరాన్ని పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు ప్రారంభించారు. 107 గేదెలకు వైద్య పరీక్షలు, 38 దూడలకు నట్టల నివారణ మందు, 1024 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు.

పల్నాడు జిల్లా : ఆరేపల్లి, వి.రెడ్డిపాలెం గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ ఆవుల సాయి మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పశుషోషకులకు ఆర్థిక తోడ్పాటు అందిస్తోందని చెప్పారు. ఈ శిబిరాల్లో 76 గేదెలకు నట్టల నివారణ, 452 కోళ్లకు టీకాలు, 2,452 గొర్రెలకు బొబ్బ టీకాలు, 232 దూడలకు నట్టల నివారణ మందులు, 4 మందగొడి ఆపరేషన్లు చేసినట్లు చెప్పారు.

'పెన్షనర్ల ప్రతినిధిగా ఎమ్మెల్సీ అవసరం'

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

రాష్ట్రంలో ఉన్న మూడున్నర లక్షల మంది పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వానికి నివేదించే విధంగా, పెన్షనర్లకు భవిష్యత్తులో వచ్చే అనేక కష్టనష్టాలను ప్రభుత్వం దగ్గరికి తీసుకువెళ్లే ఒక ప్రతినిధిని ఎమ్మెల్సీగా నియమించుకోవాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఎమ్మెల్సీ కోసం రాష్ట్ర సంఘం ప్రయత్నం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని సానుకూలంగా అంగీకరించాలని కోరారు. క్వాంటం ఆఫ్ పెన్షన్, కమ్యూటేషన్ రికవరీ ఆఫ్ పెన్షన్ గురించి ప్రభుత్వం తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు నందా నరసింహయ్య మాట్లాడుతూ పెన్షనర్లు అందరూ లైఫ్ సర్టిఫికెట్స్ ను



ఫిబ్రవరి 28 లోపు ఆన్లైన్లో ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. అసోసియేట్ అధ్యక్షులు మర్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు అనేక సమస్యలను ఇంకా పెండింగ్‌లోనే ఉంచిందని, పెన్షనర్ల డిఎ, పేరివిజన్ కమిషన్ లాంటి అనేక సమస్యలు వెంటనే పరిష్కారం చేసి పెన్షనర్లకు న్యాయం చేయాలని కోరారు.

మత్స్యకార కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా పుల్లయ్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్


ది వడ్డవల్లి ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ సహకార సంఘం అధ్యక్షులుగా మంగళపూరి పుల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సత్తెనపల్లి పట్టణంలో ఫ్రిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గ ఎన్నిక సోమవారం జరిగింది. పాలకవర్గ సభ్యులుగా మంగళ పూరి శ్రీనివాసరావు, పిట్టల ఏసుబాబు, మంగళపూరి శ్రీనివాసరావు, మంగళపూరి పుల్లయ్య, మంగళపూరి ఆదెయ్య, సాధు బాలాజీ, మారం శేషగిరిరావు, సాధు నాగేశ్వరరావు, గరిక వెంకయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా మంగళపూరి పుల్లయ్య,



ఉపాధ్యక్షులుగా సాదు బాలాజీ, కార్యదర్శిగా మంగళపూరి శ్రీనివాసరావు లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది షేక్ అబ్దుల్ ఘని వ్యవహరించారు.

నేడు ఎస్‌కెబిఆర్ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి- మాచర్ల : పట్టణంలోని శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో మంగళవారం ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలో నాలుగు ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ. 14,500 నుంచి రూ.35 వేల వరకు వేతనం ఉంటుందని చెప్పారు. ఇంటర్, డిగ్రీ, బిటెక్, ఫార్మసి తదితర విద్యార్హత కలిగిన 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు.



'అన్ని వర్గాలకూ అండగా సీఎం'

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని వర్గాలకూ అండగా నిలుస్తున్నారని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్రంలో ఎన్నో కుటుంబాలకు సాయం అందిస్తున్నారని చెప్పారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇద్దరికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం తొలి రోజు 1,600 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.24 కోట్లు విడుదల చేసే ఫైల్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారని గుర్తు చేశారు.

నేర చరిత్ర ఉన్నవారిపై నిఘా

ప్రజాశక్తి- మాచర్ల

నేరాలు జరగకుండా నిరోధించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ఎస్ఐ సంధ్యారాణి అన్నారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సచివాలయ మహిళా పోలీసుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిధిలో క్రిమినల్ కేసులు ఉన్నవారు, నేర చరిత్ర కలిగిన వారిపై నిఘా ఉంచాలన్నారు. బాలికలు, విద్యార్థినులు ర్యాగింగ్‌కు గురికాకుండా.. వారి రాకపోకలపై ఒక కన్ను వేయాలని, యువత పెడదోవ పడకుండా చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు. మత్తుపదార్థాలు, అనుమానస్పద వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. సచివాలయ పరిధిలో ఎటువంటి నేరం జరిగినా వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో నెహ్రూనికేతన్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-తెనాలి

రాష్ట్రస్థాయి తైక్వాండో అండర్-12 విభాగంలో నెహ్రూనికేతన్ విద్యార్థిని ద్వితీయ స్థానంలో నిలిచింది. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బాలికను అభినందించారు. ఈ నెల 11, 12 తేదీలలో త్కెక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో రేపల్లెలో జరిగిన కిడ్స్ చాంపియన్షిప్‌లో పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న షేక్ సనా ఫాతిమా పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని సొంతం చేసుకుందని చెప్పారు. కార్యక్రమంలో కోచ్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణ

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని జముడుబాడు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి సభ్యులు సోమవారం స్టీల్ సామగ్రిని తహసీల్దారు సిద్ధార్థ, ఎంపీడీవో విజయలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి నాలం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

జాతీయ కార్యశాల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వ్యాయామ విద్య కళాశాలలో ఈనెల 22, 23 తేదీలలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వర్క్ షాపు బ్రోచర్‌ను సోమవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. గంగాధర రావు ఆవిష్కరించారు. 'ఆధునిక పోకడలు' అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్, వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.జాన్సన్ తెలిపారు.

బుద్ధిజం విభాగంలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాలలో ఉన్న బౌద్ధ అధ్యయన కేంద్రం విభాగం ఆధ్వర్యంలో యుజిసి అండ్ ఐసిపిఆర్ సహకారంతో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎల్.ఉదయ్ కుమార్ తెలిపారు. ఈనెల 22, 23 తేదీలలో 'బుద్ధిజం సైన్స్ అండ్ టెక్నాలజీ.. ఛాలెంజర్స్ ఇన్ ద ఏజ్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య వక్తగా అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కోలారాడో ప్రొఫెసర్ ఫ్రైడెరిక్ లారెన్స్ కూలెడ్జ్, ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య గంగాధరరావు హాజరు కానున్నట్లు తెలిపారు.

దివ్యాంగురాలికి చేయూత

ప్రజాశక్తి - ప్రకాశంజిల్లా

ఫిరంగిపురం మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన కురగంటి సౌరమ్మకు సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తినుబండ్రాళ్లతో కూడిన ఒక బంకును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ బాషా మాట్లాడుతూ సౌరమ్మకు రెండు కాళ్లు పనిచేయవని.. తల్లితోపాటు, అతి కష్టం మీద జీవనం కొనసాగిస్తున్న ఆ దివ్యాంగురాలికి తమ ట్రస్ట్ ద్వారా ఒక బంకును ఏర్పాటు చేసి ఉపాధి కల్పించినట్లు చెప్పారు.

సక్రమంగా అందని ఉపాధి వేతనాలు

వ్యకాస బృందంతో పలువురు వేతనదారుల ఆవేదన



ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రత్యేక శ్మశానవాటిక స్థలం కేటాయించాలని, కమ్యూనిటీ హాలు భవనం నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో మాదిగ కాలనీ వాసులు కోరారు. సోమవారం పొనుగుపాడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. స్థానికులు పలు సమస్యలను సర్వే బృందం దృష్టికి వచ్చారు. ప్రధానంగా ఉపాధి హామీ పనుల సందర్భంగా వేతనాలు ప్రతి వారం సక్రమంగా ఇవ్వడం లేదని తెలిపారు. మూడు, నాలుగు వారాలు పని చేసిన తర్వాత.. కేవలం ఒక వారానికే ఇస్తున్నారని వివరించారు. రోజువారీ వేతనం రూ.200కు మించి పడటం లేదని చెప్పారు. ఉపాధి హామీ పని సందర్భంగా 15 సంవత్సరాలుగా పనిముట్లు అందజేయలేదని , కొత్త వారికి జాబ్ కార్డులు ఇవ్వడం లేదని తెలిపారు. మెడికల్ కిట్లు కూడా ఉండటం లేదన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్సకు కూడా వీలు ఉండటం లేదన్నారు. ఏడాదికి కుటుంబానికి 150 రోజులు పని, రూ.300 వేతనం ఇవ్వాలని కోరారు. గ్రామంలో దళితుల కోసం ఉన్న శ్మశాన వాటిక స్థలం ఎటూ చాలడం లేదన్నారు. చుట్టూ ప్రహరీ కూడా లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉంటుందని, పూడ్చిన చోటే పూడ్చాల్సిన పరిస్థితి వస్తుందని, కనీసం బోరు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాలు స్థలం ఉన్నప్పటికీ భవనం నిర్మించలేదని చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ దళితవాడలు ఇంకా సమస్యలతో కూనారిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌టి, ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు ఎక్కడా అమలు కావడం లేదన్నారు. దళితవాడలకు డ్రైనేజీ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శ్మశాన స్థలాలకు సరైన దారి, చుట్టూ ప్రహరీ లేక ఆక్రమణకు గురవుతున్నాయని చెప్పారు. వెంటనే ప్రభుత్వం స్పందించి దళితవాడలకు సంబంధించిన శ్మశాన వాటికలకు ప్రహరీ నిర్మించి, అదనంగా స్థలాల కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు సందర్భంగా కనీస సౌకర్యాలు కూడా లేవని, పనిచేయడానికి పనిముట్లు అందజేయడం లేదని చెప్పారు. పని చేసిన తర్వాత వారం, వారం బిల్లులు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ఉపాధిహామీకి, నిధులు పెంచి అడిగిన వారందరికీ పని కల్పించాలని.. పని ముట్లు, మంచినీరు, మెడికల్ కిట్ లకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో సిఐటియు నాయకులు షేక్ మస్తాన్ వలి, కోటేశ్వరరావు, రమేష్, కోటేశ్వరరావు, వెంగళరావు పాల్గొన్నారు.

ఎయిమ్స్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ ఎన్నిక



ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. తొలుత యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎయిమ్స్‌లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, ఒకే కుటుంబంలో ఐదుగురికి ఉద్యోగాలు కాంట్రాక్టర్లు ఇవ్వడం వల్ల కొత్తవారికి అవకాశం దక్కడం లేదని సమావేశం తీర్మానించింది. కొత్తవారికి అవకాశం కల్పించడంలో విఫలమైందని, కాంట్రాక్టర్ ఆఫీస్ ఎదుట ఉద్యోగాల కోసం నిలబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని సమావేశం విమర్శించింది. సిఐటియు పేరు వాడుకుంటూ కొంతమంది కాంట్రాక్టర్స్ కు తొత్తులుగా మారి, యూనియన్ కు శ్రీకారం చుట్టబోతున్నారని.. గతంలో ఆర్పిఎఫ్ అనే సంస్థ 70 మందిని ఉద్యోగాల నుంచి తీసివేసిందని, అందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని కొందరికి ఇచ్చి మరికొందరికి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని సమావేశం పేర్కొంది. మిగిలిన వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని తీర్మానించింది. అనంతరం 14 మందితో నూతన కమిటీ ఎన్నికయింది. ఎయిమ్స్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఎస్.ఎస్.చంగయ్య, అధ్యక్షులుగా రమేష్, కార్యదర్శిగా ఎం.బాలాజీ, ఉపాధ్యక్షులుగా కె.వి.ఎస్.కిరణ్, ఆర్.నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బుజ్జి బాబు, డి.మనోజ్, కోశాధికారిగా జి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులుగా జి.నాగరాజు, రవికుమార్, బి.విజయ సాగర్, సుధీర్, రాజు మోహన్ ఎన్నికయ్యారు. సీఐటీయూ నాయకులు వీవీ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీసీ భూములను స్వాధీనం చేసుకోవాలి



ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఏసీసీ భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, కార్మికులకు నష్టపరిహారంగా చెల్లించాలని ఏసీసీ కార్మికుల పోరాట కమిటీ కన్వీనర్ కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఏసీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ఆయనతోపాటు, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడారు. కార్మికులు తమ శ్రమతో కంపెనీ యాజమాన్యానికి లాభాలు చేకూర్చి, నేడు దయనీయ స్థితిలో పోరాటం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మికులు కోరిన విధంగా నష్టపరిహారం చెల్లించే విధంగా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో వి.లక్ష్మి, హిమంబి, పల్లపు బుజ్జి, యు.రమణ కూర్చొన్నారు. సిఐటియు నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, ఏఐఎఫ్‌టియు నాయకులు ఆదినారాయణ, వై.సాంబయ్య తదితరులు సంఘీభావం ప్రకటించారు.

అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మండలాల్లో గ్రామాల్లో ఏడు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అర్హులైన వారు ఫిబ్రవరి 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మంగళగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సులోచన ఒక ప్రకటనలో తెలిపారు. ఉండవల్లి 2, చిన్న కాకాని 4, ఉండవల్లి 6, ఈమని 4, పెనుమాక 7, పెదవడ్లపూడి 5, చిలువూరు 6 కేంద్రాల్లో ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. 21 నుంచి 35 సంవత్సరాల్లోపు మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు స్థానిక నివాసితులై ఉండాలని స్పష్టం చేశారు. ఏడవ తరగతి పాసై ఉండాలని, కుల ధ్రువీకరణ పత్రం, పుట్టిన తేదీ సర్టిఫికెట్లతో నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా ఖాళీల్లో రోస్టర్ ఆధారంగా పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.



న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-తెనాలి

ఓ కేసు విషయమై పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాదిపై పొన్నూరు పోలీసులు దురుసుగా వ్యవహరించి, కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరించి న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. గత నెల 26న న్యాయవాది బేతాళ ప్రభాకరరావు పొన్నూరు పోలీసు స్టేషన్ కు వెళితే అక్కడ సిబ్బంది అతనిని విచక్షణారహితంగా పోలీస్ స్టేషన్లో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేశారని తెలిపారు. న్యాయవాదిపై అక్రమంగా బనాయించిన కేసును పోలీసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభాకరరావుతోపాటు హరిదాసు, గౌరీ శంకర్, కె.ప్రకాశరావు, గుమ్మడి రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు

ప్రజాశక్తి-మంగళగిరి

మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు తొమ్మిదవ రోజు కొనసాగాయి. సోమవారం విశాఖపట్నం, ప్రకాశం మధ్య జరిగిన మ్యాచ్‌లో విశాఖపట్నం జట్టు 63 పరుగుల తేడాతో విజయం సాధించింది. చిత్తూరు, కడప మధ్య జరిగిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టు 51 పరుగుల తేడాతో విజయం సాధించింది.

విద్యార్థులు లక్ష్యానికి అనుగుణంగా కష్టపడాలి

ప్రజాశక్తి మంగళగిరి

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరేందుకు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు రాజేంద్రనాథ్, పద్మావతి అన్నారు. సోమవారం మంగళగిరి పట్టణంలో గల వీవర్స్ కాలనీలో గల మున్సిపల్ హైస్కూల్‌ను కమిషన్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి హక్కులు, పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎన్.తబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులుగా గోనుగుంట్ల కోటేశ్వరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు కోటేశ్వరావు కు ధన్యవాదాలు తెలియజేశారు.

'సంపూర్ణ పారిశుద్ధ్యం దిశగా అడుగులు'

ప్రజాశక్తి-పెదకాకాని

సంపూర్ణ పాదశుద్ధ్యం దిశగా అందరూ అడుగులు వేయాలని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. సోమవారం సోషల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అనమళ్లపుడి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత కలిగి ఉండాలని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన ఫాదర్ ఉన్నం కిరణ్, జ్యోతి రాజులను అభినందించారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవసాయ భూముల రీసర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు కృష్ణ కాంత్, వలివేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

22న దంతవైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదకాకాని : తక్కెళ్లపాడు గ్రామంలోని సిబార్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల డీన్ డాక్టర్ ఎల్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ నెల 22, 23, 24 తేదీల్లో వైద్యసేవలు అందించనున్నామని చెప్పారు.

దక్షిణ సబ్ డివిజన్ అధికారిగా భానోదయ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు దక్షిణ సబ్ డివిజన్ డిఎస్పీగా జి.భానోదయ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎం.ఎ పొలిటికల్ సైన్సు చదివిన ఆమె కొత్తగా పోలీసు సర్వీసులో చేరిన ఆమె శిక్షణ అనంతరం రాజమండ్రిలో ప్రొబెషనరీ డిఎస్పిగా పనిచేశారు. తరువాత గుంటూరు దక్షిణ విభాగం డిఎస్పిగా నియమితుల య్యారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధిస్తామని ఆమె తెలిపారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా ఎస్పి సతీష్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. మానవతా ధృక్పధంతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎస్పి ఆమెను కోరారు. పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలన్నారు.

పశ్చిమ డిఎస్‌పిగా అరవింద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు పశ్చిమ విభాగం డిఎస్‌పిగా కె. అరవింద్ సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బిటెక్ చదివిన ఆయన డిఎస్‌పిగా ఎంపిక అయిన తరువాత శిక్షణ అనంతరం తొలిసారిగా గ్రేహౌండ్స్ విభాగంలో ప్రొబెషనరీ డిఎస్‌పిగా పనిచేశారు. తొలి సారిగా డిఎపిగా గుంటూరు పశ్చిమ విభాగానికి నియమితులయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పి సతీష్‌కుమార్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. విధి నిర్వహణలో కఠినంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పి సూచించారు.

ఎఎన్‌యు దూరవిద్య ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ గతేడాది అక్టోబర్/ నవంబర్ నెలల్లో నిర్వహించిన పలు డిగ్రీ కోర్సుల ఫలితాలను సోమవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు విడుదల చేసినట్లు దూరవిద్య పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయీద్ జైన్ లాబ్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఏ నాలుగవ, ఐదవ సెమిస్టర్, బీకాం (జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్), 4,5 సెమిస్టర్లు, బి బి ఏ కోర్సుల 4,5 సెమిస్టర్ల రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు వెల్లడించారు. కోర్సులకు సంబంధించి రీవాల్యుయేషన్‌కు దర ఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఫిబ్రవరి 3వ తేదీలోగా ఒక్కొక్క పేపర్ కు రూ. 770 చెల్లించి, దరఖాస్తులను దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి అందేలా పంపాలని సూచించారు. దూరవిద్య ఫలితాలను www.anucde.info వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

విజ్ఞాన్స్ లారా కాలేజీకి ప్రతిష్టాత్మక అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు



అవార్డు ప్రదర్శిస్తున్న లావు రత్తయ్య, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక సిస్కో నెట్ ఎకాడ్ ఎక్సలెన్స్ అవార్డ్ లభించినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. సోమవారం కాలేజిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశావ్యాప్తంగా సిస్కో నెట్ ఎకాడ్ సంస్థతో 150 కళాశాలలు అనుసంధానమై ఉన్నాయని, అందులో కేవలం 13 కళాశాలలకు మాత్రమే ఈపురస్కారం లభించిందన్నారు. వీటిలో విజ్ఞాన్స్ లారా ఒకటైనందుకు సంతోషంగా ఉందన్నారు. సిస్కో నెట్ ఎకాడ్ వారిచే నిర్వహించిన నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రామింగ్, ప్యాకెట్ ట్రేసర్ అనే అడ్వాన్స్ కోర్సులలో లారా విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 8600 సర్టిఫికెట్స్ సాధించినందుకు ఈ పురస్కారం లభించినదన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి : ఎస్పీ సరిత

ప్రజాశక్తి-గుంటూరు



ట్రోఫీని ఆవిష్కరిస్తున్న ఎస్పీ సరిత, భాష్యం రామకృష్ణ తదితరులు

ప్రతి విద్యార్థి క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకొని జీవితంలో ఎదురయ్యే గెలుపోటముల్ని సమానంగా స్వీకరించాలని సిఐడి ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ఎస్పీ సరిత అన్నారు. సోమవారం భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో జెఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో భాష్యం ప్రీమియర్ లీగ్ సెంట్రల్ లెవల్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభ కార్యక్రమంలో సరిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సరిత మాట్లాడుతూ అపజయాల నుండి పాఠాలు నేర్చుకోవాలన్నారు. క్రికెట్ ఒక క్రీడమాత్రమే కాదని, జట్టును స్ఫూర్తివంతంగా, నాయకత్వ లక్షణాలతో నడిపించటానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. శారీరక, మానసిక ధారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయన్నారు. భాష్యం చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిచటానికి భాష్యం ప్రీమియర్‌లీగ్‌ను గతేడాది ఆగస్టులో 150 బ్రాంచిలలో ప్రారంభించినట్లు చెప్పారు. బ్రాంచ్, జోనల్, సెంట్రల్ స్థాయిలో మొత్తం 720 మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 26న ఫైనల్స్ ఉంటాయని తెలిపారు. తొలుత ఎస్పీ చేతులమీదుగా జ్యోతిప్రజ్వలన చేసి పోటీలు ప్రారంభించారు. అనంతరం ప్రీమియర్ లీగ్ జెండా, భాష్యం జెండాను ఎగురవేసి, బెలూన్లు ఎగురవేశారు. తొలిరోజు పోటీ పడిన జట్లలో విజేతలకు భాష్యం రామకృష్ణ ట్రోఫీలు అందచేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థల వైస్‌చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ పాల్గొన్నారు.

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 172 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ఇతర అధికారులు

కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, డిఆర్‌ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు ,ఆర్ డి ఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 172 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు పరిష్కరించాలన్నారు. పీటీషన్ల పరిష్కారంలో సంతప్తి స్థాయి తక్కువగా ఉన్న శాఖ అధికారులతో బుధ వారం మధ్యాహ్నం సమీక్షించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బ్రెయిలీ ప్రెస్‌పై విచారణ పూర్తి చేయాలి..



స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని బ్రెయిలీ ప్రెస్‌లో పుస్తకాల ముద్రణ విషయంలో ప్రభుత్వ విచారణ ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని విజువల్లీ ఛాలెంజ్‌డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్, విజువల్లీ ఛాలెంజడ్ అన్‌ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ప్రెస్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన విభిన్న ప్రతిభావం తుల, వయోవృద్ధుల సహాయ సంస్థ ఎండి కుమార్‌రాజా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి అప్పగించారని, సదరు ఉద్యోగి గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉన్న వేలాది మంది అంధులైన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించలేకపోయారన్నారు. కేవలం 3, 4 స్కూళ్లకు, అవి కూడా అరకొరా పుస్తకాలే ఇచ్చారన్నారు. పుస్తకాలు అందించకుండా అంధుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. దీనిపై ప్రభుత్వం కలెక్టర్‌ను విచారణ అధికారిగా నియమించారన్నారు. కావున తక్షణమే విచారణ పూర్తి చేసి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, అంధ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. బ్రెయిలీ ప్రెస్‌ను విద్యాశాఖకు అప్పగించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో విసిఇఎ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, వై.నరసింహారావు, విజువల్లీ చాలెంజ్‌డ్ అన్ ఎంప్లా యీస్ యూనియన్ నాయకులు జయరాజు, ఎల్.రత్నరాజు, పాల్గొన్నారు.

పొన్నూరు న్యాయవాది ఘటనపై

మేజిస్ట్రేట్ విచారణ జరపాలి..



పొన్నూరు న్యాయవాది బేతాళ ప్రకాష్‌రావుపై జరిగిన కస్టోడియన్ టార్చర్‌పై కేసు నమోదు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాదులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసు వెంకటరెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు వై.కె, శాంతకుమార్ మాట్లాడుతూ గత నెల రోజులగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో మేజిస్ట్రేట్ హోదాలో విచారణ జరిపి న్యాయవాదికి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరామని, కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు తమ పోలీసు అధికారుల్ని సంరక్షించుకుంటామని అంటుంటే న్యాయాన్ని సంరక్షించేది ఎవరని ప్రశ్నించారు. న్యాయాన్ని రక్షించాల్సిన వారు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. న్యాయవాదులపైనే పోలీసులు ఈ విధంగా వ్యవహరిస్తుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే విచారణ జరిపి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 63 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను భాధ్యతగా అధికారులు సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారుల్ని ఆదేశించారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్ నిర్వహించి 63 అర్జీలు స్వీకరించి, పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. డయల్ యువర్ కమిషనర్‌లో అందిన 15 ఫిర్యాదులను అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. ఆర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు 48 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 15, ఇంజినీరింగ్ విభాగం 15, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగం 7, అకౌంట్స్ విభాగం 5, ఉపా సెల్ విభాగానికి సంబంధించి 4 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్, ఎస్ఈనాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, మేనేజర్ బాలాజీబాష, ఆర్ఓలు పాల్గొన్నారు.

బదిలీ కార్మికుల్ని మస్టర్ కార్మికులుగా గుర్తించాలి



గుంటూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న బదిలీ పారిశుధ్య కార్మికుల్ని రోజువారీ మస్టర్ కార్మికులుగా గుర్తించి రోజు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు కోరారు. ఈమేరకు జిఎంసి గ్రీవెన్స్‌లో నగర కమిషనర్‌కు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. నగరంలో 250 మంది బదిలీ కార్మికులు ఉన్నారని, వీరికి రోజూ పని ఉండట్లేదన్నారు. పని ఉన్నా, లేకున్నా చార్జీలు పెట్టుకొని రోజూ మస్టర్ పాయింట్‌కు వస్తున్నారన్నారు. వీరిని రోజువారీ మస్టర్ కార్మికులుగా గుర్తించి రోజూ పని కల్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో సిహెచ్.దుర్గా, సిహెచ్.సుబ్బరాయుడు, మల్లిక, బి.లక్ష్మీ, బి.ఎల్లయ్య, ఎ.మంగ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ పిజిఆర్ఎస్‌లో 14 అర్జీలు

ప్రజాశక్తి తెనాలి



తెనాలిలోఅర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ కలెక్టర్

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 14 అర్జీలు దాఖలయ్యాయి. డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి నాలుగు, పురపాలక సంఘంలో సమస్యలపై రెండు, పోలీసు శాఖకు సంబంధించి మూడు, సర్వే అంశాలపై రెండు, పంచాయతీరాజ్, గహ నిర్మాణం, వైద్య శాఖకు సంబంధించి ఒక అర్జీ చొప్పున దాఖలైనట్లు ఆమె వెల్లడించారు. ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పి జి ఆర్ ఎస్ లో వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పి.జి.ఆర్ఎస్ లో వివిధ సమస్యలపై నాలుగు అర్జీలు స్వీకరించినట్లు తహశీల్దార్ కెవి గోపాలకష్ణ తెలిపారు.